# అమ్మడూ కళ్ళజోడూ


"ప్రియబాంధవి"

అమ్మడు ఇంటరు పాసయి విశాఖపట్నం వచ్చింది కాలేజీలో చేరటానికి. ఐతే మిగతా ఊళ్ళలో కాలేజీలు లేవా అనేరు! అయినా విశాఖలో చదవటం అదో మోజు! అదీకాక వాళ్ళ బాబాయీ పిన్నీ వుండటం ఒక విశేషం. కాలేజీలో చేరటానికి బాబాయిని తీసుకుని కాలేజీకి వచ్చింది అమ్మడు.

కాలేజీలో జాయినయే తతంగం పూర్తి చేసుకుని బయటపడేసరికి వరండాలో రకరకాల సీతాకోక చిలుకలు ఉండటం చూసి ఆశ్చర్యపోలేదు కాని వాళ్ళలో చాలమందికున్న కళ్ళజోళ్లు మహా ఆకర్షించాయి! అయితే అమ్మడికి మాత్రం ఒక సందేహం కల్గింది. ఇంతమందికీ కళ్ళ జబ్బులేనా అని! లేకపోతే ఎందుకు వేసటారూ? అని ప్రశ్నించుకుంది అమ్మ

"పద అమ్మడూ!" అన్న బా పిలుపుతో ప్రస్తుతానికి వచ్చింది. మీదకు చేరి బస్సు అని పిలవబడే 'పార్శిల్ ఎండ్ లగేజ్ వేన్' లా వాహనంలో ఇద్దరూ రూలబడ్డారు హూనమయినా ఇల్లు చేరారు!

ఈ బస్సు ప్రయాణంలో రెండ్రో పాటు అమ్మడు అదోలా ఫీలవే ఒళ్ళంతా చచ్చినట్లయేది అలా ముడకుని నిలబడేది. ఆ కండక్టరు కూడ వాళ్ళవద్దే తచ్చాడి టిక్కెట్లు చింపుతా ఆ త్రాష్టం వెనక్కి పోడేం అనుకు అమ్మడు అమాయికంగా! అడికేం తెలుసూ అసలు రహస్య నాలుగు రోజులు కాలేజీకి వె



శరీరానికి 'పరస్పర్శ' అలవాటయి యింది. మరో మార్గం లేక!

ఇలా రోజూ కాలేజీకి వెళ్తూంది కాని కళ్ళన్నీ అమ్మాయిల కళ్ళజోళ్ళ పే! అబ్బ! అంతలేపి కన్నులున్న నాక్షి'కి కూడ ఎంతపెద్ద కళ్ళజోడో! దులోనూ ఆ స్కై-బ్లూ లెన్సెస్'ఎంత చ్చటగా ఉన్నాయి? అనుకుంది మ్మడు.

ఆ రోజు మధ్యాహ్నం 'లీజర్ వర్'లో లైబ్రరీలోకి వెళ్ళింది. ఇలా ఏదో ళ్ళజోడు గూర్చే ఆలోచిస్తోంది. ఆలో చలనుంచి తేరుకుని పుస్తకం విప్పింది. దుకో పేజీలన్నీ అలికేసినట్లున్నాయి. హెడ్డింగు' తప్ప మిగతా అక్షరాలన్నీ 'జిబిజిగా' చీకటిగా కన్పించేయి. కళ్ళు లుముకుని చూసింది. ఏవో రంగు— ంగుల సున్నాలు తిరుగుతున్నట్లున్నాయి. వి రోదసిలోని గోళాల్లాగున్నాయి.

"ఇదేం చెప్మా?" అనుకుంది అమ్మడు ాష్‌బేసిన్ దగ్గిర ముఖం కడుక్కుని ుమాలుతో కళ్లు తుడుచుకుంది. ైబ్రరీలో ఉండబుద్ధి కాలేదు. దగ్గర్లోనే న్న 'పాకవిలాస్'లో స్ట్రాంగ్ కాఫీ ాగితే బుర్ర చురుకందుకొంది.

ఆ తర్వాత క్లాస్‌లో కూడ బోర్డుమీద ఎకనామిక్స్ లెక్చరర్‌గారి 'గ్రాఫ్' అంతు పట్టలేదు. గీతలు రెండేసిగా ఉన్నాయ్! ఎలాగో ఆ గంట గడిపి ఇల్లు చేరింది అమ్మడు.

సాయంత్రం ఎక్కడికీ వెళ్ళక వీధి అరుగు మీదే ఒంటరిగా కూర్చుని సన్న జాజి పందిరివైపు పరధ్యాన్నంగా చూస్తూంది.

"ఏం పరధ్యానంలో పడ్డావ్ అమ్మడూ?" అన్న బాబాయి పలకరింపుతో ఉలిక్కి పడింది. తమాయించుకుని తన లైబ్రరీ గోళాల అనుభవం ఎకనామిక్స్ గ్రాఫూ— ఏ కరువుపెట్టింది. ఆ బాబాయి మాత్రం ఏమంత అనుభవశాలి కనుక? ఈ మధ్యనే ఇరవై దాటని పిన్నిని పెళ్ళి చేసుకున్నాడు. బాబాయికి ఇంకా థర్టీస్‌లో పడందే: బహుశా ఈ దసరాల్లో తండ్రి కావచ్చు!

బాబాయికే సరిగా అంతుపట్టలేదు. సరే నని డాక్టర్ 'నేత్రావధానం' దగ్గరకు తీసు కెళ్ళేడు. అతని మెల్లకన్ను చూట్టంతో అమ్మడుకి నవ్వొచ్చింది. అయినా కళ్ళ డాక్టరు కదా' ప్రక్కనున్న గదిలోకి తీసు కెళ్ళి దూరంగానూ దగ్గిరగానూ అక్షరాలు చదవమన్నాడు. చాలవరకూ బాగానే చదివినా చివరి అక్షరాలు తడబడిపోయింది.

"హం!" అంటూ మూలిగి డాక్టరు అమ్మడ్ని స్టూలు మీద కూర్చోమన్నాడు. గదిలో లైటు ఆర్పేసాడు! . అమ్మడికి ముచ్చెమటలూపోసేయి. గదిలో అంధ కారం బాబాయి కన్పించలేదు. ఇంతలో ఏదో చిన్న వెలుగు ఒక బల్బుతోనున్న మెషిన్ తెచ్చి—చిన్న మిర్రర్‌తో తన కంట్లోకి లైట్‌ఫోకస్ చేసేడు. కళ్ళు జిగేల్‌మంటే కళ్ళు మూసుకుంది అమ్మడు. "నా కళ్ళలోకి చూడాలమ్మాయ్" అంటూ ఆ మిర్రర్‌తో ఇటూ అటూ చూసేడు.

ఏమిటీతని సాహసం? మరీ దగ్గరగా ముఖంపెట్టి కళ్ళలో కళ్ళుపెట్టి చూస్తాడేం? అదీకాక—ఇంకా తన కళ్ళలోకి చూడ మంటున్నాడు — అనుకుంది అమ్మడు.




అదీ ఆర్పేసి - చిన్న పెన్ టార్చ్‌తో అలా మరీ మరీ - మీద పడ్తాడేం? అతడి ఊపిరికూడ ముక్కులో కొస్తున్నంత దగ్గరగా ముఖంలో ముఖంపెట్టి చూడటంతో కళ్ళు మూసేసింది అమ్మడు. మరీ చిరాకేసింది అతగాడూరు కుంటేనా? జబ్బ పట్టుకుని—రెండు రెప్పలూ బలవంతంగా విడదీసేడు! శరీరం జలదరించింది సర్వనాశనం అయేటట్లుంది ఈ చీకట్లో - అనుకుంది అమ్మడు. అయినా భరించక తప్పదు!

ఆ తర్వాత - ఈ లెన్సూ - ఆ లెన్సూ మార్చి మార్చి ... అటుచూడు - ఇటు చూడు - అంటూ నానా హైరానా పెట్టి, ఏదో రాసి చీటి అమ్మడి కిచ్చేడు. ఆ చీటీ చూసేసరికి ఆల్‌జీబ్రా-జ్యామెట్రీ కలగా పులగం చేసినట్లుంది. ఏవో ప్లస్‌లూ, మైనస్‌లూ...డిగ్రీలూ డివైడెడ్‌బైలూ చూసేసరికి ఈ డాక్టరుకి మెల్లతోపాటు పైత్యం కూడ ఉందేమో నన్పించింది అమ్మడుకు!

ఎలాగైతేనేం బాబాయితో కలిసి బయటపడింది. మెయిన్ రోడ్‌లో 'ఆర్కీ షాప్'కి వెళ్ళారిద్దరూ కళ్ళద్దాల కోసం. ఆ షాపు చూసేసరికి—ఆ అద్దాల్లో—కళ్ళద్దాల ఫ్రేములు చూస్తూంటే - కళ్ళు చెదిరిపోయాయి అమ్మడికి. రెండు మూడు రోజుల్లో రమ్మన్నారు షాపువాళ్ళు. అప్పటికిసిద్ధం చేస్తామన్నారు.

ఆ మర్నాటినుంచీఅమ్మడుకు హుషారు ఎక్కువైంది. తను కళ్ళజోడులో మహ దర్జాగా ఉండొచ్చునని మురిసిపోయింది. ఆ మీనాక్షీ, సరళా, లతా ఇలా అందర్నీ చూసి తను మూర్ఛపోనక్కరలేదనుకుంది అమ్మడు. నిజంవే! అమ్మడుకు మాత్రం ఏం తక్కువా? సుమారు పొడుగ్గానే ఉంది


మ్మడు. పచ్చని మేనిఛాయ—సళాకు ంటి శరీరం-సంపంగి లాంటి ముద్దొచ్చే ుక్కు — తిమ్మనార్యుడే ఉంటే— మ్మడు ముక్కుమీద పద్యమేం కర్మ? బంధమే వ్రాయకపోయేవాడా? అమ్మ ని కాటుక కళ్ళు—కాటుక పెట్టుకున్నట్లే మింపజేస్తాయి. మీ నాల్గా—సోగ దేరి ంటాయి—పోతనామాత్యుడే ఉంటే— రస్వతిమీద—'కాటుక కంటి నీరు ' నకుండా—అమ్మడి కాటుక కళ్ళమీద— ంటు తేనియల కవిత్వం—ధారావాహి ంగా వ్రాయడే? అలాంటి అమ్మడికి క్కటి కళ్ళజోడు మీద మనసు పోయిం ంటే అబ్బుర మేముంది?

ఆ రోజు సాయంత్రం ఆప్టీషియన్స్ వద్దకు వెళ్ళి తనకు సూటయ్యే లేత నేరేడు రంగు పల్చని ఫ్రేమ్‌లో-పెద్ద లెన్స్‌తో - కళ్ళద్దాలు అమర్చి ఉండేసరికి—ఎవరూ చూడకుండా ముద్దుపెట్టుకుని — నిలువు టద్దంలో చూసుకుంటూ — కళ్ళజోడు అమర్చుకుంటే-అప్సరలను తలదన్నేలా ఉంది.

ఆనందం-వయసులాగే ఉప్పొంగింది. లేత చిరునవ్వు గులాబీ పెదాలను ముద్దా డింది.

అందమయిన కేస్‌లో పెట్టుకుని బాబా యితో కలిసి ఇల్లు చేరింది అమ్మడు. ఆ రాత్రంతా అమ్మడి మనసులో తెలుగులో ఈస్ట్‌మన్ కలర్ సినిమా డ్రీమ్ సీన్ తిరగ సాగింది. ఎప్పుడు తెల్లవారుతుందా— ఎప్పుడు కాలేజీకి వెళ్తానా—అనుకుంటూ ఉవ్విళ్ళూరుతూ గడిపిందా రాత్రి అమ్మడు.

మర్నాడు-టిప్-టాప్‌గా తయారయి—




మేచింగ్ డ్రస్సప్‌తో-కళ్ళజోడును ముద్దా డుతూ అద్దంలో పదేపదే తన ప్రతిబింబం చూసుకుని మురిసిపోతూ - ఎలాగైతేనేం బయటపడింది బస్సుకోసం.

చూస్తూండగానే ఒకటి రెండు బస్సులు దాటిపోయాయి. ఒక బస్సు వచ్చి ఆగింది. ఇంకా దగ్గరగా రానీ అనుకుంది అమ్మడు. ఇంతట్లో బస్సు కదిలిపోయింది మరో బస్సు వచ్చింది. మరి దగ్గరగా రాదు కాబో లనుకుని దాన్ని అందుకుందుకి పరుగు గెత్తబోతే — ఆ కండక్టరు "చావాలని ఉందా?" అంటూ చీవాట్లు వేసాడు. అమ్మడు మూతి ముడుచుకుని - అలిగి-ఆ బస్సు ఎక్కలేదు. ఒక అరగంట గడిచే సరికి—కిట కిటలాడుతూ మరో బస్సు వచ్చింది. అది ఆగటంతోనే ఫుట్‌బోర్డు ఎక్కబోతే—రెండుసార్లు తన స్లిప్పర్లు

"భ్రాంతి"

సచిత్ర మాసపత్రిక

ముఖ్య ప్రకటన!

ఇన్నేళ్ళ భ్రాంతి ఏం సాధించింది - సమీక్షల పోటీ నిర్వహిస్తున్నాము.

ఉత్తమ సమీక్షలకు బహుమతులున్నాయి.

1. సమీక్షలు ప్రధానంగా భ్రాంతిని పొగడ్తలతో నింపేసి వుండాలి. భ్రాంతిపై విమర్శ తలపెట్టిన భాగాలున్న సమీక్షలు పోటీకి అర్హములు కావు.
2. అవకాశమున్న మేరకు ఇతర పత్రికలపై విరుచుకుపడాలి. ఇతర పత్రికలపై విమర్శలున్న సమీక్షలకు ప్రత్యేక ప్రాధాన్యత వుంటుంది.

త్వరపడండి! పొగడ్తల మాల లందించండి! బహుమతు లందుకోండి!

—ఎడిటర్, భ్రాంతి

తా క భ్రాంతి బలహీనతలు కప్పిపుచ్చి వాటినే భ్రాంతియొక్క గొప్పలుగా చిత్రీకరించేందుకు వలసిన (ఉచిత) చిట్కాలకోసం సంపాదకుడిని సంప్రదించండి.

స్లిప్ అయాయి. ఫుట్ బోర్డు పాదాలకి తగలందే! అమ్మడు ఇలా "సప్త పాదాలు' త్రొక్కుతూండగానే ఆ బస్సు కదిలి పోయింది.. ఎలాగైతేనేం తడుముకుంటూ మరో బస్సులో జొరబడింది.

'ద్వారకా ఎంపోరియం' హాల్టులో ఎవరో పలకరిస్తే వెనుతిరిగి చూసింది. "ఇటు చూడవోయ్! నేనూ మీనాక్షిని" అంటూ తన భుజాల్ని ప్రక్కనుంచీ తట్టితే కళ్ళజోడు తీసి చూసింది మీనాక్షిని. మీనాక్షి ఫకాల్న నవ్వింది.

ఎలాగైతేనేం కాలేజీ చేరుకుని మేడ మెట్లు ఎక్కబోతూంటే ఎత్తెత్తి కాళ్ళు రెండేసి మెట్లపై వెయ్యసాగింది. మీనాక్షి నవ్వు ఆపుకోలేక పోయింది.

"ఏమిటోయ్ మెట్లన్నీ మరీ ఎత్తుగా వచ్చేస్తున్నాయ్?" అంది అమ్మడు అయోమయంగా.

"ఓహో క్రొత్త కళ్ళజోడా? ఎం పవరుందోయ్?" అని ప్రశ్నించిం మీనాక్షి.

ఏదో జవాబు చెప్పి క్లాస్‌రూంలో అడుగుపెట్టబోతూండగా ద్వారం తగి (గుమ్మం) ముందుకు తూలబోయింది ఎలాగో సర్దుకుని క్లాసులో కూర్చుంది బొటనవ్రేలు తెగబాధ పెట్టూంది. కళ్ళంట నీళ్ళు చిమ్మాయి. క్లాసురూంలో అంత కలగాపులగంగా నీళ్ళలో ఈదులాడ తున్నట్లు కన్పించసాగేరు. ఎకనామిక్స్ లెక్చరర్ తాటకిలా కన్పించింది! బోర్డు మీద వ్రాసినదంతా రంగుల రాళ్ళలోంచి చూస్తూన్నట్లూ అక్షరాల అంచుల్లో పంచ రంగులూ కన్పించసాగేయి. మధ్యలో లెక్చరర్ ఆవలిస్తే ఆ నోరూ, పళ్ళ

నాగమ్మ సినిమాలో— మాయలపకీరు
క గృహంలా రంగుల్లో భయం
ంగా కన్పించింది.

నోట్సు వ్రాద్దామని పెన్ తీస్తే మూత
క్రిందపడింది. క్రిందకు వంగి తీయ
తూ ప్రక్కనున్న నీరజ చెప్పులు తడవ
ంది. నీరజకు గిలిగింతలు కాగా
దకు చూసి అమ్మడు అవస్థకి
క్కన నవ్వింది. టేబిలు క్రింద నుంచి
త తీసేసి అమ్మడికి అందించింది.
జ నవ్వుతో అమ్మడికి తల తీసేసి
యింది. నీరజను చూస్తుంటే శూర్పణ
గా కన్పించింది. ఎలాగో కోపం
ట్రోల్ చేసుకుని క్లాసు అవగానే బయట
ంది హడావుడిగా. ఈ హడావుడిలో
రండాలో ఎవర్నో గుద్దేసరికి - ఆమె
లిటిక్స్ లెక్చరర్! ఆమె చుర చుర
గాపింది అమ్మడివైపు. "సారీ! మేడమ్"
ంటూ చరచరా వరండా దాటి ఆవరణ
కి వచ్చింది అమ్మడు.

ఏ(విటీ సొద? తను కళ్ళజోడు పెట్టు
ని దర్జాగా ఉండక ఇలా ఒదిగి ఒదిగి
ంగలా రావటం ఎందుకూ? అని రోషం
ట్టుకొచ్చింది.

కళ్ళజోడు బాగా సర్దుకుని—చేతిలో
పుస్తకం అదిమి పట్టుకుని—తల నిటా
రుగా ఎగరవేసి-దర్జాగా ఆవరణ దాటింది.

ఇంతలో 'క్రీం .. క్రీం' అంటూ ప్రక్కనుంచే కారు హారన్ మ్రోగటంతో త్రుళ్ళిపడి ప్రక్కకుచూస్తే-ఇంకేముంది!

కారు విండో లోంచి ప్రిన్సిపాల్— పులిలా తనవైపు చూస్తూ... "బి-ఎలర్ట్.. డోంట్ బి స్లీపీ " అని నాలుగు చీవాట్లు వేసి కారు నడుపుకుపోయింది ఆ మహాం కాళి!

ఛీ! అంటూ కోపంగా కళ్ళజోడు తీసి తన వేనిటీ బేగ్‌లో పడేసి ఇల్లు చేరింది అమ్మడు.

"ఏం అమ్మడూ? కళ్ళజోడేదీ?" అని వీధిలోంచే ప్రశ్నించిన పిన్నికి సమాధానమైనా చెప్పకుండా మూతి ముడుచుకుని ఇంట్లోకి వెళ్ళిపోయింది అమ్మడు.

నాటి నుంచీ అమ్మడ్ని కళ్ళజోడుతో ఎవరూ చూడలేదు.

ఇంతకీ ఈ రోజు అమ్మడు లైబ్రరీలో కూర్చుని ఉండగా కరెంటు పోయిందని కానీ—ఎకనామిక్స్ లెక్చరర్ గారి సుద్ద ముక్క కొన చీలి ఉండి రెండేసి గీతల్లా కనిపించే గ్రాఫు గీసిందని కానీ—మీకు తెలిసినా చెప్పకండేం?

అసలే అమ్మడు ఉడుకుమోతు! ★

